|| ధర్మో రక్షతి రక్షితః ||

# లహారి

( ఆధ్యాత్మిక-సామాజక దినపత్రిక )

ధర్మం | సమాజం | నిజాయితీ వార్తలు

సెప్టెంబర్ 1, 2026
మంగళవారం

www.tmedia.net.in

సంపుట : 02 | సంచిక : 244
పేజీలు : 6 | వెల : ₹5/-

Spot Speed NEWS

## ఆంజనేయ స్వామి మహాత్యం



అంజనేయ స్వామి అంటే భక్తికి, బలానికి, ధైర్యానికి, వినయానికి ప్రతిక. శ్రీరాముడిపై అపారమైన భక్తితో, తన శక్తినంతా ధర్మ రక్షణకు అంకితం చేసిన మహనీయుడు హనుమంతుడు.

### ◆ జన్మ మహాత్యం

అంజనా దేవి, కేసరి దంపతులకు జన్మంచిన హనుమంతుడు వాయుదేవుని అనుగ్రహంతో వాయుపుత్రుడుగా ప్రసిద్ధి చెందాడు. చిన్నతనంలోనే అపారమైన శక్తి, చురుకుడనం, ధైర్యాన్ని ప్రదర్శించాడు.

### ◆ శ్రీరామ భక్తి

హనుమంతుడి జీవితంలో అత్యంత గొప్పది ఆయన శ్రీరామ భక్తి. రాముడిని కలిసిన తరువాత తన జీవితం మొత్తం రామసేవకే అంకితం చేసాడు. సీతమ్మ జాడను కనుగొనడం, సముద్రాన్ని దాటడం, లంకలో ప్రవేశంచడం వంటి అసాధారణ కార్యాలను రాముని కోసం చేసాడు.

### ◆ లంకాదహనం

సీతమ్మను రావణుడు లంకలో బంధించని విషయం తెలుసుకున్న హనుమంతుడు ఆమెకు శ్రీరాముడి సందేశాన్ని అందించాడు. రావణుడి అహంకారానికి హెచ్చరికగా లంకలో తన తోకకు నిప్పు పెట్టించుకున్నప్పటికి, అదే అగ్నితో లంకను దహనం చేసాడు.

### ◆ సంజీవని పర్వతం

లక్ష్మణుడు యుద్ధంలో మూర్ఛపోయనప్పుడు సంజీవని ఔషధం కోసం హనుమంతుడు హిమాలయాలకు వెళ్లాడు. ఏది సంజీవని ఔషధమో గుర్తించలేక మొత్తం పర్వతాన్నే ఎత్తుకుని వచ్చాడు. ఆయన భక్తి, వేగం, శక్తికి ఇది గొప్ప నిదర్శనం.

## భక్తుల ఆహార భద్రత పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

**హోటల్ నిర్వాహకులతో సమావేశంలో అదనపు ఈవో**



తిరుమలలోని హోటళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో భక్తులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని తయారు చేసి భక్తుల ఆహార భద్రతపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని టీటీడీ అడనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి అన్నారు.

బ్రహ్మోత్సవాలు రానున్న నేపథ్యంలో తిరుమలలోని ఆస్థాన మండపంలో హోటల్ నిర్వాహకులతో టీటీడీ అడనపు ఈవో సోమవారం సమావేశం నిర్వహించాడు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్ పరిశుభ్రత, ఫుడ్ ప్రాసెసింగ్ పై గత రెండేళ్లలో తిరుమలలోని వివిధ హోటల్ యాజమాన్యాలకు, నిర్వాహకులకు అనేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించామన్నారు.భక్తుల ఆహార భద్రతే మనందరి ప్రధమ బాధ్యత అన్నారు. ఇకపై ప్రతినెలా తప్పనిసరిగా కనీసం 10 నుంచి 15 శాంపిల్స్ తో నూతన ఆధునిక ఆహార పదార్థాల పరీక్షలను ల్యాబ్ టెస్టులు నిర్వహిస్తామని చెప్పారు.

ల్యాబ్ టెస్టుల్లో నిబంధనలకు అతీతంగా ఫలితాలు వస్తే రూ.5 లక్షల జరిమానా, తమకు కేటాయించిన దుకాణాన్ని సీజ్ చేయబడుపంటి చర్యలు కూడా ఉంటవ అన్నారు. అదేవిధంగా హోటల్ నిర్వాహకులు తమకు కేటాయించిన స్థలాన్ని దాటి ఆక్రమణలకు పాల్పడరాదన్నారు. త్వరలో తిరుమలలోని హోటళ్లలోని వంట గదులను ఆడిటింగ్ చేసి భద్రతా ప్రమాణాలపై సర్టిఫికెట్ జారి చేస్తామని చెప్పారు.

తిను బండారాలను ఎమ్మార్పీ ధరలకు మాత్రమే విక్రయంచాలని సూచించారు.

హోటల్ లో పని చేస్తున్న కార్మికులందరికి వైద్య పరీక్షలు నిర్వహించేందుకు హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పారు.

అంతకు ముందు ఎఫ్ఎస్ఎస్ఏఐ అధికారి శ్రీ జగదీష్ తిరుమలలో హోటల్ నిర్వాహకులు పాటించాల్సిన నియమ, నిబంధనలను వివరించాడు.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఎస్టేట్ ఆఫీసర్ శ్రీ వెంకటేశ్వర్లు, హెల్త్ డిప్యూటి ఈవో శ్రీ సోమన్నారాయణ, వీజీవి శ్రీ సురేంద్ర, ఇతర అధికారూల పాల్గొన్నాడు.

## ఈరోజు పంచాంగం

(సెప్టెంబర్ 1, 2026)

| | |
|---|---|
| సంవత్సరం | : శ్రీ పరాభవ నామ సంవత్సరం |
| ఆయనం ఋతువు | : దక్షిణాయనం, వర్ష ఋతువు |
| మాసం | : శ్రావణ మాసం (కృష్ణ పక్షం) |
| తిథి : | : కృష్ణ పక్షం చవితి (సెప్టెంబర్ 1 ఉదయం 07:41 వరకు) |
| నక్షత్రం : | : అశ్వని (సెప్టెంబర్ 2 తెల్లవారుజాము వరకు) |
| యోగం : | : వృద్ధి |

**ముఖ్యమైన వవరాలు**

| | |
|---|---|
| రాహుకాలం | : మధ్యాహ్నం 3:32 నుండి 5:07 వరకు |
| అభిజిత్ మహూర్తం | : ఉదయం 11:55 నుండి మధ్యాహ్నం 12:46 వరకు |

## వ్రతాలు / పండుగలు

### సంకష్టహర చతుర్థి



హిందూ సంప్రదాయం ప్రకారం
సెప్టెంబర్ 1వ తేదీన
సంకష్టహర చతుర్థి,
శ్రావణ మంగళగౌరి వ్రతం,
అలాగే అగస్త్య అరర్ఘ్య వంటి
పూజా కార్యక్రమాలు ఉన్నాయి.

## ఆరోగ్యానికి అమృతం సొరకాయ...

- బరువు తగ్గడంలో సహాయపడుతుంది
- గుండె ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణ
- చర్మ సౌందర్యం, మంచి నిద్ర
- శరీరాన్ని చల్లబరుస్తుంది
- జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది



అయతే, సొరకాయ రసం తాగేటప్పుడు అది చేదుగా ఉంటే కచ్చితంగా తాగకూడదు. చేదుగా ఉన్న సొరకాయలో కూకర్బిటాసిన్ అనే విషపూరిత పదార్థం ఉంటుంది, ఇది కడుపునొప్పి లేదా వాంతులకు దారితీస్తుంది. కాబట్టి ఎల్లప్పుడూ తాజా, తియ్యటి సొరకాయను మాత్రమే ఎంచుకోవాలి.